ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 11.11.24 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత యువత సామర్థ్యం  నేడు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోందని, రానున్న 25 ఏళ్లలో సంపూర్ణంగా అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంలో పాల్గొన్నాలని ప్రధానమంత్ర నరేంద్ర మోదీ యువతకు పిలుపునిచ్చారు.
2. జార్ఖండ్ శాసనసభ ఎన్నికల తొలిదశ  ప్రచారం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఈ సాయంత్రం నాలుగు గంటలకు , ఇతర ప్రాంతాల్లో ఐదు గంటలకూ ముగిసింది. ఈ నెల 13న  43 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది.
3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఛత్తీస్గడ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు 726 కోట్ల రూపాయల విలువచేసే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది.
4. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 25వ దక్షిణాసియా టెలికమ్యూనికేషన్స్ నియంత్రణ దారుల మండలి సమావేశాల్లో పాల్గొన్న కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, ప్రభుత్వం దేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీకి కట్టుబడి ఉందని చెప్పారు.
5. బీహార్ లో ఈ రోజు ప్రారంభమైన మహిళల ఆసియా హాకీ ఛాంపియన్ షిప్ ట్రోఫీ పోటీల్లో మలేషియను భారత్ 4-0 గోల్స్ తేడాతో

మట్టికరిపించింది.

---------------------

**PM - Swami Narayan Mandir**

భారత యువత సామర్థ్యం నేడు ప్రపంచ దేశాలను ఆకర్షిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. నిపుణులైన మన యువత తమ దేశాల్లో పనిచేయాలని ప్రపంచ నేతలు ఆశిస్తున్నారని మోడీ చెప్పారు. గుజరాత్ రాష్ట్రం వడ్ తాల్ లోని శ్రీ స్వామినారాయణ్ మందిర్ 200 వార్షికోత్సవ వేడుకల్లో ఈ ఉదయం వీడియో మాధ్యమం ద్వారా పాల్గొన్న ప్రధానమంత్రి, నైపుణ్యానికి మారుపేరైన మన యువతకు రానున్న రోజుల్లో మరింత డిమాండ్ ఏర్పడగలదని చెప్పారు. దేశ పురోభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, వారు తమ నైపుణ్యాలని మెరుగుపరచుకొని సాధికారులు కావాలని పిలుపునిచ్చారు. స్వామి నారాయణ మందిర్ 200 వార్షికోత్సవ వేడుకల సందర్భంగా 200 రూపాయల వెండి నాణెం, తపాల బిళ్ళల విడుదల పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. 200 ఏళ్ళ క్రితం స్వామి నారాయణ ఏర్పాటు చేసిన వడ్తాల్ ధామ్ లో నేటికీ ఆధ్యాత్మిక చింతన సజీవంగా నిలిపిన భక్తులకు అభినందనలు తెలియజేసిన మోదీ , భారతీయ సంస్కృతి నిరంతరాయంగా ప్రవహించే జీవధారవంటిదని వ్యాఖ్యానించారు.

**NSD**

--------------------------------

**Add PM**

రానున్న 25 ఏళ్లలో సంపూర్ణంగా అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంలో పాల్గొన్నాలని యువతకు ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.  నైపుణ్యం ప్రధాన లక్షణంగా ఉన్న కొత్త తరాన్ని అభివృద్ధి పరచడంలో కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని ప్రధానమంత్రి తెలియజేశారు విద్య, నైపుణ్య అభివృద్ధి, వ్యసనాల విముక్తి ఆధ్యాత్మికత నాగరికతల సమ్మేళనం వంటి అనేక అంశాల్లో స్వామినారాయణ భక్త సమాజం అనేక సేవలందించిందని ప్రశంసించారు. వికాస్ భారత్ అన్న తమ ప్రభుత్వ విధానాన్ని ఉటంకిస్తూ వారసత్వం చరిత్ర లేని ఏ సమాజం పురోగమించలేదని అన్నారు. ఈనెల నుంచి 15 వరకు కొనసాగే ఈ ఉత్సవాలో పాల్గొనేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.

**NSD**

--------------------------------

**జార్ఖండ్ క్యాంపెయిన్:**

జార్ఖండ్ శాసనసభ ఎన్నికల తొలిదశ  ప్రచారం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఈ సాయంత్రం నాలుగు గంటలుకు , ఇతర ప్రాంతాల్లోఐదు గంటలకూ ముగిసింది. ఈ నెల 13 న అంటే ఎల్లుండి,  43 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. ఈ దశ ప్రచారంలో 200లకు పైగా సభలు ర్యాలీలు జరిగాయని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షాలైన ఎన్ డి ఏ ఇండియా బ్లాక్ కూటములు వివిధ అంశాలతో ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు ముమ్మరమైన ప్రచారాన్ని సాగించాయి. బంగ్లాదేశీ చొరబాట్లు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవినీతి ఆరోపణలు, నిరుద్యోగం వంటి అంశాలను ఎన్డీఏ లేవనెత్తగా, రాష్ట్రం పట్ల కేంద్రం వివక్ష,  నిధుల విడుదలలో పక్షపాతం వంటి ఆరోపణలతో ఇండియా కూటమి  ప్రచారాన్ని

సాగించింది. ఎన్డీయే తరఫున  ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, బిజెపి సీనియర్ నేతలు యోగి ఆదిత్యనాథ్, హిమంత బిశ్వ శర్మ, చిరాగ్ పాశ్వాన్ తదితరులు ప్రచారం చేయగా, ఇండియా బ్లాక్ తరఫున కాంగ్రెస్ సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, కూటమి నేతలు లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్ పాల్గొన్నారు.

**NSD**

--------------------

**JHARKHAND- POLLING PARTY**

జార్ఖండ్ లోని పశ్చిమ సింగ్ భూమ్, లాటేహార్, లోహార్ డాగా, గడ్వా, గుమ్లా జిల్లాల్లోని 225 పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బందిని పంపించినట్లు ప్రధాన ఎన్నికల అధికారి కె. రమికుమార్ వెల్లడించారు. మిగతా పోలింగ్ బూతులకు బృందాలను రేపు పంపనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

**NSD**

-------------------------------

**By-polls campaigning:**

Kerala వయనాడ్ సహా ఈనెల 13న 11 రాష్ట్రాల్లోని 33 అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగే ఉప ఎన్నికల నిమిత్తం ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. రాజస్థాన్ లో ఏడు సీట్లు,  పశ్చిమ బెంగాల్లో ఆరు, అస్సాంలో ఐదు,  బీహార్ లో నాలుగు, కర్ణాటకలో మూడు, మధ్యప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లో చెరో రెండు అసెంబ్లీ స్థానాలకు ఈ బుధవారం ఉప ఎన్నికలు జరుగుతాయి. ఇక కేరళ చత్తీస్గడ్ గుజరాత్ మేఘాలయ రాష్ట్రాల్లో ఒక్కో అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నికలు జరుగుతాయి.

**NSD**

-------------------------

**Amit Shah : projects**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఛత్తీస్గఢ్ ఒడిశా పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు 726 కోట్ల రూపాయల విలువచేసే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఆయా రాష్ట్రాల్లో అగ్నిమాపక సేవల విస్తరణ, నవీకరణ లక్ష్యాలుగా ఈ ప్రాజెక్టులను చేపట్టనున్నారు. చత్తీస్గఢ్ రాష్ట్రానికి 148 కోట్ల రూపాయలు ,ఒడిశాకు 201 కోట్ల రూపాయలు, పశ్చిమబెంగాల్ కు 377 కోట్ల రూపాయలను కేటాయించారు.  జాతీయ విపత్తు స్పందన నిధి కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం ఐదు వేల కోట్ల రూపాయలను మంజూరు చేయగా,  15 రాష్ట్రాలకు సంబంధించి రెండువేల ఐదు వందల నలభై రెండు కోట్ల రూపాయలు ఇప్పటికే విడుదల చేసామనీ హోం మంత్రిత్వ శాఖ తెలియజేసింది.  దేశంలో విపత్తు నిర్వహణ మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని మంత్రిత్వ శాఖ  ఈ సందర్భంగా వెల్లడించింది.

**NSD**

---------------------------

**JAISHANKAR-INDIA-RUSSIA**

భారత్, రష్యాల మధ్య వ్యాపార సంబంధాలను మరింత పటిష్ట పరచవలసిన అవసరం ఉందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జై శంకర్ అన్నారు. ముంబైలో జరుగుతున్న ఇండో – రష్యా వ్యాపార సదస్సులో పాల్గొని కీలకోపన్యాసం చేసిన జైశంకర్, ప్రస్తుతం ఇరు దేశాల మధ్య 66 బిలియన్ డాలర్ల మేర జరుగుతున్న వాణిజ్యం, 2030 సంవత్సరానికి కల్లా 100 బిలియన్ డాలర్ల మార్క్ దాటగలదన్న

విశ్వాసం వ్యక్తం చేశారు. రవాణా, బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలు వంటి రంగాల్లో ఉన్న ఇబ్బందులను తొలగించుకునే దిశగా ఇరు దేశాలు కృషి చేస్తున్నాయని త్వరలో ఇరు పక్షాలకు సంతృప్తికరమైన పరిష్కారాలు లభించగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రష్యా దేశ తొలి ఉప ప్రధానమంత్రి డెనిస్ మాంటురోవ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**NSD**

--------------------------------

**ఫార్మా విలేజ్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో దుద్యాల మండలం లగిచర్లలో  ఫార్మా గ్రామానికి భూమి సేకరించాలన్న ప్రభుత్వ యోచనకు నిరసనగా గ్రామస్తులు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ ఏరియా అభివృద్ధి సాధికారత సంస్థ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డిపై దాడి చేశారు. జిల్లా యంత్రాంగం గ్రామంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినప్పుడు పరిస్థితి అదుపు  తప్పింది. రైతులకు నచ్చజెప్పే ప్రయత్నంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర అధికారులతో కలిసి లగిచర్ల గ్రామాన్ని సందర్శించారు. దీంతో రైతులు, మహిళలు, గ్రామస్తులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన కారులతో మాట్లాడేందుకు జిల్లా కలెక్టర్ ప్రయత్నించగా ఆయనపై వారు దాడికి దిగారు. వాహనాలను ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి అధికారులకు భద్రత కల్పించారు.

**STRINGER/VKB**

-------------------

**RASHTRIYA EKTA PARV**

2047 సంవత్సరానికల్లా దేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా మలచడంలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించాలంటూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ ప్రాంతంలోని తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో జరుగుతున్న రాష్ట్రీయ ఏక్తా పర్వ్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనేక రాష్ట్రాల విద్యార్థులు కలిసి చదువుకునే ఒక్కో కేంద్రీయ విద్యాలయం, వివిధ భాషలు, సంస్కృతులకు కేంద్రంగా ఉంటూ మిని భారత్ ను తలపిస్తున్నాయని మంత్రి అన్నారు. కేంద్రీయ విద్యాలయాలు విద్యను అందజేయడంతో పాటు జాతీయ సమైక్యతను ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య సమైక్యతను స్నేహభావాన్ని పెంపొందించటమే ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ లక్ష్యం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

**NSD**

--------------------

**SCINDIA-SOUTH ASIAN TELECOMMUNICATIONS**

న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 25వ దక్షిణాసియా టెలికమ్యూనికేషన్స్ నియంత్రణ అధికారుల మండలి సమావేశాల్లో పాల్గొన్న కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, దేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల తయారీకి కట్టుబడి ఉందని చెప్పారు. మొబైల్ అవసరాలను 99.3 శాతం దేశీయంగా ఉత్పత్తి చేసిన పరికరాల ద్వారా తీర్చుకుంటున్నామన్న మంత్రి, మూడు రోజుల సదస్సులో

దక్షిణాసియా దేశ ప్రతినిధులు ఈ రంగానకి చేందిన కీలక అంశాలను చర్చించి పరిష్కారాలు కనుగొంటారని చెప్పారు.

**NSD**

------------------------

**Hockey :**

బీహార్ లో ఈరోజు ప్రారంభమైన మహిళల ఆసియా హాకీ ఛాంపియన్షిప్ ట్రోఫీ తొలి మ్యాచ్ జపాన్ దక్షిణ కొరియా మధ్య జరిగింది. రాజ్గిర్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మాచ్ డ్రా గా ముగిసింది. ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. కాగా, బీహార్ లో అంతర్జాతీయ క్రీడల పోటీ జరగడం ఇదే మొదటిసారి. అతిథి భారతదేశంలో సహా ఈ టోర్నమెంట్లో జపాన్ దక్షిణ కొరియా థాయిలాండ్ మలేషియా చైనా దేశాలు పాల్గొంటున్నాయి. పది రోజులపాటు జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఫైనల్ సహా మొత్తం 20 మ్యాచ్ లలో వివిధ దేశాల జట్లు పాల్గొంటాయి. ఈ సాయంత్రం జరిగే మ్యాచ్లో రెండు సార్లు టైటిల్ విజేత భారత్, మలేషియా తో ఢీ కొట్టి 4-0 తేడాతో గెలుపొందింది. ఈ మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్ లో చైనా థైలాండ్ దేశాలు పోటీ పడగా చైనా 15-0 తో థాయిలాండ్ ను మట్టికరిపించింది.

**NSD**

-----------------------

**మృదంగ కమలాకరం అస్తమయం**

ప్రపంచ ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు వరదరావు కమలాకరరావు (88) ఈ ఉదయం రాజమండ్రిలో తుది శ్వాస విడిచారు. పిన్న వయస్సులోనే మృదంగ విద్వాన్ గా పేరుపొందిన కమలాకరరావు, కళాశాల విద్యార్థిగా ఉండగానే రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చేతుల మీదుగా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా మెడల్ అందుకున్నారు. ద్వారం వెంకటస్వామి నాయుడు సహా అనేక గొప్ప విద్వాంసులకు మృదంగ సహకారం అందించారు.

**DESK**

------------------------

**REV. DAY PM-SWAMINARAYAN MANDIR**

Prime Minister Narendra Modi has said that the whole world is attracted by the capability of the Indian youth. He said that today, most world leaders expect the Indian youth, the skilled manpower, to work in their countries. Addressing a programme marking the 200th-anniversary celebrations of Shree Swaminarayan Mandir in Vadtal, Gujarat, through video conferencing this morning, Mr. Modi said that the global demand for our youth is going to increase further. He added that the youth should be empowered for a developed India, and skilled youth will become the country’s biggest strength.

**The Prime Minister has urged the countrymen to embrace the vision of a Developed India and actively contribute to achieving it over the next 25 years. He underlined the substantial efforts of the government to develop a new generation of skilled workers. The Prime Minister also lauded the notable contribution of the Swaminarayan cult in various fields such as education, skill development, de-addiction, and creating a new generation by blending spirituality with modernity. Reiterating the core philosophy of his government, ‘Vikas bhi Virasat bhi’, he said that no country can progress without conserving its legacy and heritage. He called on the people and spiritual leaders of India to take pride in the country's rich legacy and ensure that it is passed**